بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Huzur-e-Anwar 12.12.2014 (Telugu)**

**విశ్వాసుడు నిజమైన రీతిలో విశ్వాసుడగుటకు కృషి చేయవలెను. అతడు నిజమైన విశ్వాసుడైనచో అల్లాహ్ పరోక్షముగా అతని విశ్వాస తాజాదనమునకు తగిన ఏర్పాట్లు చేయును.**

**ఇస్లాం, తన ఉనికి సత్యమును తనకు బహూకరించే దినము వచ్చుటకు, అతనికి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాంతివంతమైన ముఖము, దేవుని ప్రకాశవంతమైన ముఖము కనిపించుటకు విశ్వాసుడు సదా ప్రార్థనలు, దైవస్మరణలో యుండవలెను.**

హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 12.12.2014 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ – లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు సూచనతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పలు సంఘటనలను నేడు కూడ నేను ప్రవేశపెట్టెదను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు తెలిపిన ప్రకారము వివిధ కోణములు వ్యక్తమగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం స్థాయి, స్థానము, వారికి లభించిన దైవ సహాయముల మరో కోణము కూడ తెలియును.

యూనుస్ అధ్యాయము సూక్తి 17లో అల్లాహ్ నుడివిన సిద్ధాంతము لَبِثتُ فیکم عمرا من قبلہ افلا تعقلون అనగా నేను మీలో ఒక సుదీర్ఘ ఆయువు గడిపినాను. అయినను మీరు తెలివినుపయోగించరా ? ప్రవక్త సత్యమునకు ఇదొక సిద్ధాంతము. అతని గతము అతని జీవితమును బహిరంగపరచును. ఖాదియాన్‌లో పలువురు పెద్ద పెద్ద విద్యావంతులు సమావేశమై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు వ్యతిరేకముగా దూషించుచు సుదీర్ఘ ఉపన్యాసములు చేసిరి. పెద్ద పెద్ద ప్రణాళికలతో వారు ఆ సభను నిర్వహించిరి. అశాంతి కలిగించుటకు ప్రయత్నించిరి. అల్లాహ్ కరుణించినందున వారు అశాంతిని కల్గించలేక పోయిరి. కాని సాధ్యమైనంత వరకు దూషించిరి. ఆ తర్వాత హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు వారి ఆరోపణలకు సమాధానాలిచ్చి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమును నిరూపించిరి. వారిట్లనిరి. హజ్రత్ మిర్జా గారి గత జీవితమును చూచినచో వారు వారిక్కడి హిందువులు, సిక్కులు, ముస్లిములకు మీరు నా గత జీవితముపై ఏదేని విమర్శ చేయగలరా ? అని పదే పదే ప్రకటించిరి. కాని ఎవరికి ధైర్యము కాలేదు. పైగా వారి పవిత్రతను ఒప్పుకోవలసి వచ్చెను. వారి గత జీవితము పూర్తిగా పవిత్రమైనదని ప్రతి ఒక్కరు సాక్ష్యమిచ్చిరి. కనీసం విమర్శ మాత్రం చేయలేక పోయిరి. 40 సం॥ల వరకు లోపరహితముగా నున్న వ్యక్తి, అతని జీవితము పవిత్రగా నుండగా రాత్రికి రాత్రి ఎలా తారుమారగును. అపవిత్రమగును. వారి గతము ఎంత లోపరహితము, ప్రకాశవంతమైనది. అందుకే ఎవరు సాహసించలేదని స్పష్టమగును.

మరల ముమినూన్ అధ్యాయములో అల్లాహ్ ఇట్లనెను. انا لننصر رسلنا అనగా మేము మా ప్రవక్తకు సహకరింతుము. ఈ సహాయమును మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పట్ల ఎలా చూడగలము. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. వివధ రకాలుగా వారిని హతమార్చుటకు ప్రయత్నించిరి. హత్య చేయుటకు కొందరు నియమించబడిరి. బూటకు హత్యా ప్రయత్న వాజ్యములు మోపబడినవి. డా॥ మార్టిన్ క్లార్క్ బూటకపు హత్యా ప్రయత్న వాజ్యము వేయించెను. నన్ను హజ్రత్ మిర్జా గారు నియమించిరని ఒకడు వాగ్మూలము కూడ ఇచ్చెను. ఈ మిర్జా, మసీహ్ దావాదారున్ని ఇంత వరకు ఎవడు ఎందుకు పట్టుకోలేదు? నేను పట్టుకుంటాను అని ప్రకటించి వచ్చిన న్యాయమూర్తి తర్వాత ఇది బూటకపు వాజ్యమని ప్రకటించెను. దేవుడు ఈ బూటకపు వాజ్యమును నిర్వీర్యము చేసెను.

మన జమాఅత్ ఉత్సాహభరిత ముబల్లిఘ్ మౌల్వీ ఉమర్ దీన్ షిమ్లవీ కూడ ఈ ప్రమాణమును పరీక్షించే అహ్మదీ అయిరి. వారిట్లు చెప్పేవారు. ఇప్పుడు మిర్జా గారిని ఎదుర్కొనుటకు ఏ పద్ధతిని అవలంభించవలెని షిమ్లాలో మౌల్వీ ముహమ్మద్ హుసేన్, మౌల్వీ అబ్దుర్రహ్మాన్ సయ్యాహ్, మరికొందరు వ్యక్తులు అభిప్రాయము సేకరించుచుండిరి. మౌల్వీ అబ్దుర్రహ్మాన్ ఇట్లనెను. ఇప్పుడు మిర్జా గారు నేను ముబాహిస (చర్చా కార్యక్రమము)లో పాల్గొనని ప్రకటించిరి. మనము ముబాహిస కొరకు కరపత్రము ఇచ్చివేయుదుము. వారు పోటీకి సిద్ధమైనచో మనమిట్లు అనవచ్చును. ఇంతకు ముందు ముబాహిస చేయనని కరపత్రమిచ్చి ఇప్పుడు ముబాహిసకు దిగినందున వారు అబద్ధమాడిరి. ఒక వేళ ముబాహిసకు సిద్ధము కానిచో మిర్జా గారు ఓడిపోయిరని మనము అల్లరి చేయుదుము. అప్పుడు మౌల్వీ ఉమర్ దీన్ ఇట్లనెను. దీని అవసరమేముంది. నేను వెళ్లి వారిని హతమార్చుదును. ఇదంతా చేయబడెనని మౌల్వీ ముహమ్మద్ హుసేన్ అనెను. దేవుడు ఇంతగా రక్షించుచున్న వ్యక్తి దేవుని వైపు నుండే కావచ్చునని మౌల్వీ ఉమర్ దీన్ గారి హృదయములో నాటుకపోయెను. వారు బైఅత్ చేసిరి. వ్యతిరేకులు వారిని హతమార్చాలని చూచిరి కాని అల్లాహ్ వారిని రక్షించెను. శత్రుత్వము చేయువాడు కూడ సత్యస్వభావము కలిగియున్నచో అతడే స్వయాన గాయపడి తన హృదయమును విక్రయించి పోవును.

క్రైస్తవుల తరపున వేయబడిన హత్యా ప్రయత్న వాజ్యపు వివరణను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు తెలిపిరి. నన్ను హత్య చేయుటకు మిర్జా గారు ఒక వ్యక్తిని పంపిరని మార్టిన్ క్లార్క్ న్యాయ స్థానములో దావా వేసెను. మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ వారికి వ్యతిరేకముగా ఈ వాజ్యములో సాక్ష్యమిచ్చుటకు కూడ వచ్చిరి. ఒక మౌల్వీ పోటీగా సాక్ష్యమిచ్చుటకు హాజరగును, కాని అవమానపడునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ ముందుగానే తెలిపెను. దైవవాణిలో అతని అవమానము గురించి తెలుపబడినా, దైవవాణిలో తెలిపిన విషయమును బహిరంగముగా పూర్తి చేయుటకు కూడ ధర్మబద్ధముగా ప్రయత్నము చేయబడును. మౌల్వీ ఫజల్ దీన్ లాహెూర్ న్యాయవాది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాజ్యమును వాదించుచుండిరి. మౌల్వీ ముహమ్మద్ హుసేన్‌ను కించపరచే ఒక ప్రశ్న వారు అడగదలచిరి. అటువంటి ప్రశ్నను లేవెత్తుటకు వారు అలైహిస్సలాం నిరాకరించిరి. మౌల్వీ ఫజల్ దీన్ అహ్మదీ కాకుండిరి. హనఫీల నాయకులు. అందుకే ధార్మికముగా అసూయ కలిగియుండేవారు. కాని అహ్మదియేతరుల సమావేశములలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యక్తిత్వముపై దాడి జరిగినచో వారు గట్టిగా ఖండించేవారు. సిద్ధాంతముల విషయము వేరు. వారి ప్రవర్తనలకు మనలో ఏ మౌల్వీ సరితూగడని వారనే వారు. ప్రవర్తనలలో నేను కూడ వారిని పలు అవకాశములలో పరీక్షించినాను. వారు నిలిచిన స్థానములో మనలోని ఏ మౌల్వీ నిలువలేడు. ఇటు

సాక్షి అవమానపడునని దైవవాణి అందెను. అతని సాక్ష్యము వారు అలైహిస్సలాంను నేరస్తునిగా చేయును. సాక్షి స్థాయిని దిగజార్చే ప్రశ్నను వారు అడగనివ్వనే లేదు. మౌల్వీ ముహమ్మద్ హుసేన్ అవమానము గురించి తెలిపిన అల్లాహ్ ఒక వైపు వారి ప్రవర్తనలను చూపి వారి గౌరవమును నిలిపెను. అహ్మదియేతరుడైన న్యాయవాది దృష్టిలో వారి స్థాయిని ఎంతో పెంచెను. మరో వైపు అసాధారణ కారణములను సృష్టించి మౌల్వీ గారిని కూడ అవమానపర్చెను. ఇదిట్లు జరిగెను. గతములో కఠినముగా నున్న న్యాయమూర్తి హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను తనతో పాటు కుర్చీ మీద కూర్చోబెట్టెను. మౌల్వీ ముహమ్మద్ హుసేన్ కోపముతో విర్రవీగి నాకు కూడ కుర్చీ ఇవ్వవెనని అడిగెను. కమీష్నర్‌కు కోపము వచ్చి ఇట్లనెను. వృధా మాట్లాడకు. వెనక్కి జరిగి పాదరక్షములలో నిలబడు. చెప్డాసి కమీష్నర్ పదములను విని మౌల్వీ ముహమ్మద్ హుసేన్‌ను పట్టుకొని తీసుకొచ్చి పాదరక్షములలో నిలిపెను. లోపల నాకు అవమానము జరిగెను. బయట వేలాది మంది యున్నారు. నా ఈ అవమానము వారికి తెలిసినచో వారేమందురని భావించి న్యాయస్థానము నుండి బయటికి వచ్చిరి. వరాండాలో ఒక కుర్చీ వేసి యుండెను. ఆ అవమానమును కప్పిపుచ్చుకొనుటకు ఇది సువర్ణ అవకాశమని మౌల్వీ గారు ఆ కుర్చీని లాక్కొని దాని పై కూర్చొనిరి. కుర్చీ మీద కూర్చొన్నట్లు చూచి లోపల కూడ నాకు కుర్చీ లభించిందని ప్రజలు భావింతురని ఊహించిరి. కాని చెప్డాసి చూచి కుర్చీ నుండి లేవాలని లేపి వేసెను. ఈ విధముగా వరాండాలో నున్న కుర్చీ కూడ జారిపోయెను. వాజ్యము గురించి తీర్మానము ఎలా జరుగునోనని బయట ప్రజలు దుప్పట్లు వేసుకొని నిరీక్షించుచుండిరి. ఒక్క దుప్పటిలో కొంత ఖాళీ స్థలము చూచి అక్కడికి పోయి కూర్చొనిరి. అప్పుడు అహ్మదియేతరులైన మియా ముహమ్మద్ బఖ్ష్ గారిది ఆ దుప్పటి. దానిపై కూర్చొని యున్న మౌల్వీ ముహమ్మద్ హుసేన్‌ను చూచి ఆగ్రహానికి లోనై ఇట్లనిరి. నా దుప్పటి వదులుము. నీవు నా దుప్పటిని మలినము చేసితివి. నీవు మౌల్వీ అయి క్రైస్తవులకు సహాయములో సాక్ష్యమిచ్చుటకు వచ్చితివి. ఇటుల ఆ దుప్పటి నుండి కూడ లేవవలసి వచ్చెను. వారు ప్రతి చోట అవమానమును ఎదుర్కొనిరి.

ఇవి స్పష్టమైన సంకేతములు. ఏ విధముగా అల్లాహ్ హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను ఒక శత్రువు చేతుల నుండి నిర్దోషిగా చేసెను. ఇంత వరకే కాదు. సర్ కెప్టెన్ డగ్లస్‌కు అల్లాహ్ ఇంకా కొన్ని సంకేతములు చూపెను. అవి వారికి మరణించేంత వరకు గుర్తుండెను. సర్ డగ్లస్‌కు గులాం హైదర్ నామము గల ఒక హెడ్ క్లర్క్ యుండెను. వారీ కథనము వినిపించిరి. సర్ డగ్లస్ రోడ్డు మీద నడుచుచుండిరి. వారు ఒక సారి ఇటు మరొక సారి అటు పోయేవారు. నేను వారి వద్దకి వెళ్లితిని. వారిట్లనిరి. నేను మిర్జా గారి ముఖము చూచినప్పటి నుండి నాకిట్లు కనిపించుచున్నది. మిర్జా గారు నిర్దోషి అని వారి వైపు వ్రేలు చూపుచు ఒక దేవదూత నాతో అంటున్నాడు. అందుకే నేను న్యాయస్థానమును వాయిదా వేసినాను. ఇక్కడికి వచ్చిన తర్వాత నడుచుచుండగా ఈ కొసకు వెళ్లగా మిర్జా గారు అక్కడ నిలిచి ఇదంతా అసత్యము, నేనీ పని చేయలేదని అంటున్నారు. నేను రెండవ వైపు ఆ కొసకు వెళ్లగా మిర్జా గారు అక్కడ నిలిచి ఇదంతా అసత్యము, నేనీ పని చేయలేదని అంటున్నారు. నా పరిస్థితి ఇట్లనే వున్నచో నేను పిచ్చివాడినగుదును. నేనిట్లనంటిని. అయ్యా! సూపరింటెండెంట్ పోలీస్ ఇక్కడికి వచ్చినారు. వారు కూడ ఆంగ్లేయులే. వారిని పిలుచుకుందాము, వారి మాట విననచో మీకు శాంతి కలుగును కావచ్చు. వారు రాగా సర్ డగ్లస్ గారు నా పరిస్థితి ఇది, నాకు పిచ్చి ఎక్కుతోందని అనిరి. అప్పుడు సూపరింటెండెంట్ పోలీస్ ఇట్లనిరి. మీరు ఆ వ్యక్తిని పాద్రీల చెరలో యుంచిరి. వారు అతనికి నేర్పినదే అతడు వచ్చి న్యాయస్థానములో చెప్పుచున్నాడు. మీరు అతన్ని పోలీసుల అదుపులో ఇవ్వండి. అప్పుడు చూడండి! అతను ఎటువంటి వాగ్మూలము ఇచ్చునో. వెంటనే డగ్లస్ గారు అబ్దుల్ హమీద్‌ను

పోలీసుల అదుపులో పంపించుటకు ఆదేశమిచ్చిరి. ఈ విధముగా ఆదేశానుసారము అబ్దుల్ హమీద్‌ను పాద్రీల చెర నుండి పోలీసుల అదుపులో పంపబడెను. రెండవ రోజు లేదా అదే రోజు అతడు నేను అబద్ధము చెప్పుచున్నాని అంగీకరించెను. తుదకు అతడు అన్ని విషయములను చెప్పెను. సర్ డగ్లస్ తదుపరి పేషీలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నిర్దోషిగా ప్రకటించెను. ఈ సంఘటనలన్ని మన కొరకు స్పష్టమైన సంకేతములు. కాని అల్లాహ్ సర్ డగ్లస్ కొరకు ఇంకా సంకేతములను సృష్టించెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. డగ్లస్ స్వయాన నాకిట్లు చెప్పెను. ఒక రోజు ఒక భారతీయ సి.ఎస్ మీ జీవితములోని విచిత్ర సంఘటనలలో ఒక సంఘటన తెలుపగలరని అనెను. అప్పుడు నీనతనికి ఇదే మిర్జా గారి సంఘటన వినిపించినాను. నేనీ సంఘటన వినిపించుచుండగా చెవిటి వాడైన వారి పని మనిషి మీతో సమావేశమగుటకు బయట ఒక వ్యక్తి నిలిచియున్నాడని అనెను. అతడు లోపలికి వచ్చి పాద్రి వారిస్ దీన్ నామము గల నా తండ్రి మీకు తెలుసా అని అనెను. అవును నేనిప్పుడే వారి గురించి ప్రస్తావించుచుంటినని నేనంటిని. పాద్రి వారిస్ దీన్ గారు మృతి చెందిరని ఇప్పుడే టెలిగ్రామ్ వచ్చినదని ఆ యువకుడు చెప్పెను. డా॥ మార్టిన్ క్లార్క్‌ను సంతోష పెట్టుటకు వారి తరపున ఈ తతంగం నడిపింది పాద్రి వారిస్ దీనె. కాని పాద్రి వారిస్ దీన్ గురించి ప్రస్తావన జరుగుచున్న ఆ సమయముననే అతని కుమారుడు అక్కడికి వచ్చి తన తండ్రి మృతి వార్త అందించుట విచిత్ర విషయమే. సర్ డగ్లస్ మరణించేంత వరకు కలిసిన ప్రతి అహ్మదీకి ఈ విషయము చెప్పేవారు. ఇటువంటి స్పష్టమైన సంకేతములతో అల్లాహ్ తన సందేశహరుల సత్యమును బహిరంగపరచును. విశ్వాసుడు నిజమైన రీతిలో విశ్వాసుడగుటకు కృషి చేయవలెను. అతడు నిజమైన విశ్వాసుడైనచో అల్లాహ్ పరోక్షముగా అతని విశ్వాస తాజాదనమునకు తగిన ఏర్పాట్లు చేయును. వాస్తవానికి ఇటువంటి విశ్వాసము లేనిదే ఆనందము లేదు. కనులు తెరిపించని, మానవున్ని అంధకారములో నున్న విశ్వాసపు ఉపయోగమేమిటి ? ఈ లోకములో అంధునిగా నున్నవాడు వచ్చే లోకములో కూడ అంధునిగానే నుండును. ఈ లోకములో స్పష్టమైన సంకేతములు కనిపించని వానికి వచ్చే లోకములో కూడ స్పష్టమైన సంకేతములు కనిపించవు. ఇది సంకేతముల విషయము. వంద సం॥ కంటే అధికమైనా ఈ సంకేతముల పరంపర నేటికి కొనసాగుచున్నది. గొప్ప సంకేతమైన ఈ విషయము నేడు కూడ ప్రత్యక్ష్యమగుచున్నది. కెప్టెన్ డగ్లస్ కుమార్తె తరపు మనుమడు నాకిట్లు సందేశము పంపెను. నేను బైఅత్ చేయాలని కోరుచున్నాను. నా తాతతో ఏ సత్కార్యము అయినదో, ఎంతటి గొప్ప పుణ్యమైనదో అహ్మదియ్యత్‌లో ప్రవేశించు కోరిక నాకు గట్టిగా కలుగుతుంది. నేడు అతనికి ఆలోచన కలుగుట ఇదొక సంకేతము. సర్ డగ్లస్‌కు చూపించబడిన సత్యమును అతను స్వీకరించలేదు. కాని అతని మనుమడు నేను స్వీకరించవలెనని కోరుచున్నాడు. మార్టిన్ క్లార్క్ మనుమని విషయము మీరు వినేయుందురు. నా ముత్తాత తప్పులో యుండెను, మిర్జా గారు సత్యవంతులై యుండిరని ఇక్కడికి వచ్చి స్పష్టముగా ప్రకటించెను.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. ఇస్లాం, తన ఉనికి సత్యమును తనకు బహుకరించే దినము వచ్చుటకు, అతనికి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాంతివంతమైన ముఖము, దేవుని ప్రకాశవంతమైన ముఖము కనిపించుటకు విశ్వాసుడు సదా ప్రార్థనలు, దైవస్మరణలో యుండవలెను. ఇలా జరిగినప్పుడు రాత్రి, పగలు, సంవత్సరము బాధల సంవత్సరములైనను, ఆనందముల సంవత్సరములైనను అతనికి సమానమగును. ఒకే ఆలోచన మానవునికి యుండును. ఇదే ప్రేమలో మానవుడు లీనమైయుండును. ఏది ఏమైనను ఇటువంటి వ్యక్తి సంతోషముగా నుండును. ఎవరితో భయపడక సంతోషముతో నుండును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మీద కరమ్ దీన్ భీన్ వాజ్యము మోపబడినప్పుడు న్యాయమూర్తి హిందువు యుండెను. ఆర్యులు అతన్ని రెచ్చగొట్టెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు తప్పక కొంత

శిక్ష విధించవలెనని అనిరి. అతడు ఇలా చేయుటకు వాగ్దానము కూడ చేసెను. ఖ్వాజా కమాలుద్దీన్ గారు ఈ విషయము విని భయపడిరి. అప్పుడు హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఖ్వాజా గారు మీరెందుకు ఆందోళన చెందిరి. దేవుని పులిపై ఎవడు చెయ్యి వెయ్యగలడు. తర్వాత ఇటులనే జరిగెను. ఇద్దరి న్యాయమూర్తుల ముందు ఈ వాజ్యము ప్రవేశపెట్టబడెను. వీరిద్దరికి కఠిన శిక్ష విధించబడెను. ఇలా ఆర్యులకు వారి ఉద్దేశములో సఫలము లభించలేదు. మానవుడు అల్లాహ్ వాడైనచో ప్రపంచమంతా అతనిదగును. హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ దైవవాణి ద్వారా ఇట్లు తెలిపెను. “నీవు నా వాడైనచో ప్రపంచమంతా నీదగును” కనుక మీరు అల్లాహ్ వారగుము. ఈ విధముగా మీరు శాంతిలోకి వత్తురు, మీ సంతానము, మీ బంధు, మిత్రులు కూడ శాంతిలొకి వత్తురు.

మరో చోట వారిట్లనిరి. పాద్రి మార్టిన్ క్లార్క్ వాజ్యము వేసినప్పుడు నేను భయాందోళనకు గుర్రై దుఆ చేసినాను. రాత్రి స్వప్నములో ఇట్లు చూచితిని. హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను పోలీసులు ఒక చోట నిలిపి, వారి వెనుక, ముందు కూడ కట్టెలు పేర్చిరి. వారి మెడ మాత్రమే నాకు కనిపించుచున్నది. ఆ కట్టెలపై గ్యాస్‌నూనె పోసి నిప్పంటించుటకు సైనికులు ప్రయత్నము చేయుచున్నారు. నేను ముందుకు వెళ్లి అగ్నిని చల్లార్చుటకు కృషి చేసినాను. ఇంతలోనే ఇద్దరు, ముగ్గురు సైనికులు నన్నుపట్టుకొనిరి. వీరు కట్టెలకు నిప్పంటితురా అని నేను చాలా భయపడితిని. ఈ సమయంలోనే అకస్మాత్తుగా నా చూపు పైన పడెను. తులుపుపై మహా అద్భుతముగా, స్పష్టమైన అక్షరాలలో ఇట్లు వ్రాసియున్నట్లు నేను చూచినాను. అల్లాహ్ ప్రియ దాసులను ఎవరు కాల్చగలరు. పరలోకములోనే కాదు ఈ లోకములో కూడ విశ్వాసులకు రక్షణ లభించుననిరి.

నేను ప్రస్తావించిన ఐ.సి.ఎస్‌కు కెప్టెన్ డగ్లస్ తెలిపిన సంఘటనలో ఒక విషయము ఇట్లు కూడ గలదు. నేను మిర్జా గారి వంటి సాహసిని ఎవరిని చూడలేదు. వారిపై ప్రమాదకర నేరము మోపి ప్రమాదములో పడవేసినను న్యాయస్థానము మీరు గౌరవము భంగపరచు వాజ్యము వేయవచ్చునని అడిగినప్పుడు నేనలా చేయదలచు కోలేదని వారనిరి. ఇది వారి సాహసము. ఇవన్ని వ్యతిరేకతలు ఎదురైనను అల్లాహ్ వాగ్దానము మేరకు వారు సురక్షితముగా యుండుటయే కాక వారి జమాఅత్ అభివృద్ధి చెందెను.  ఖాదియాన్ కూడ ప్రగతి సాధించెను. ఈ ప్రగతినే ప్రస్తావించుచు హ|జత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. ఒక కాలములో ఇక్కడ అహ్మదీయులను మస్జిదులోకి రానివ్వకపోయేది. నమాజ్‌కు పోయేవారు క్రింద పడిపోవాలని చౌరస్తాలో మేకులు నాటిరి. బావి నుండి నీరు తీసుకోనిచ్చేవారు కాదు. అహ్మదీయులకు పాత్రలు కూడ ఇవ్వకూడదని కుమ్మరులను ఆదేశించునంత వరకు ఇది పెరిగెను. ఆ కాలములో ఇవన్ని కష్టములుండెను. కాని వారిప్పుడు ఎక్కడున్నారు. వారి సంతానము అహ్మదీయులైరి. అహ్మదియ్యత్‌ను అంతము చేయదలచిన వారి సంతానము అహ్మదియ్యత్‌ను వ్యాపింపజేయుటలో నిమగ్నమై యున్నారు. ఇది కూడ అల్లాహ్ సహాయక ప్రత్యేక సంకేతము. ప్రపంచములో ఎక్కడెక్కడ జమాఅత్‌ను అల్లాహ్ వ్యాపింపజేసెను. ఈ విషయములు హ|జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు నిదర్శనములు. వారి తర్వాత కొనసాగిన ఖిలాఫత్ సత్యమునకు నిదర్శనములు. ఇవి మన విశ్వాసమును పెంచును. ఈ విషయములను మనము ఎల్లప్పుడు దృష్టిలో వుంచుకొనుటకు అల్లాహ్ అనుగ్రహించు గాక! ఈ విషయములు సదా మన, మన సంతాన విశ్వాసమును పెంచు గాక! (ఆమీన్)☼☼

*Summary: Nashr-o-Isha'at, Translation:Hafiz Syed Rasool Niyaz, (Telugu Desk)*

Published by: Nazarath Nashr-O-Isha’ath, e-mail:telugudesk@yahoo.in
P.O.:Qadian, Dist:Gurdaspur, Pin:143516, Punjab, Mob 84376 99866